లారీ డ్రైవర్‌కు జైలు శిక్ష, జరిమానా

మందమర్రి, మార్చి 10: రోడ్డు ప్రమాదంలో కానిస్టేబుల్ జక్కని శ్రీధర్ మృతికి కారణమైన లారీ డ్రైవర్ శేరి సుధాకర్ రెడ్డికి సోమవారం మంచిర్యాల మొదటి అదనపు జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ ఉపనిషద్వని 18 నెలల జైలు శిక్షతో పాటు 8000 రూపాయల జరిమానా విధిస్తూ తీర్పు వెల్లడించినట్లు మందమర్రి ఎస్ఐ రాజశేఖర్ తెలిపారు. పట్టణంలోని పాతబస్టాండ్ ఏరియాకు చెందిన కానిస్టేబుల్ జక్కని శ్రీధర్ 2016 అక్టోబర్ 5న మంచిర్యాల నుంచి మందమర్రికి బైక్‌పై వస్తుండగా అందుగుల పేట సమీపంలోని సింగరేణి మహిళా కళాశాల వద్ద రహదారి ఎదురుగా మంచిర్యాల వైపపు వెళ్తున్న లారీని డ్రైవర్ శేరి సుధాకర్ రెడ్డి అతివేగంగా అజాగ్రత్తగా నడిపి బైక్‌ను ఢీ కొట్టాడు. ప్రమాదంలో అక్కడికక్కడే మృతి చెందిన శ్రీధర్ తండ్రి జక్కని లక్ష్మయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు అప్పటి ఎస్ఐ తుకారాం కేసు నమోదు చేసి దర్యాప్తు అనంతరం 15 మంది సాక్షులను విచారించి నిందితుడిపై చార్జిషీట్ ఫైల్ చేసినట్లు తెలిపారు. కోర్టులో వాదనలు విన్న అనంతరం నేరం రుజువు కావడంతో మొదటి అదనపు జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ ఉపనిషద్వని నిందితుడైన డ్రైవర్ సుధాకర్ రెడ్డికి 18 నెలల జైలు శిక్షతో పాటు రూ.8 వేల జరిమానా విధిస్తూ తీర్పు వెల్లడించినట్లు తెలిపారు. శిక్ష పడేలా కృషి చేసిన కోర్టు డ్యూటీ ఆఫీసర్లు మధుసూదన్, సురేందర్, లైజనింగ్ ఆఫీసర్ వెంకటేశ్వర్లును మంచిర్యాల డీసీపీ అభినందించారు.

యువకుడిపై గుర్తు తెలియని వ్యక్తుల దాడి

మంచిర్యాల అర్బన్, మార్చి 10: మంచిర్యాలలోని హమాలీవాడ పోచమ్మ చెరువు కట్ట వద్ద గల శివాజీ గ్రౌండ్‌లో అదే ఏరియాకు చెందిన ఎర్రగుంటపల్లె సంపత్ అనే యువకుడిపై మద్యం మత్తులో గుర్తు తెలియని వ్యక్తులు ఆదివారం అర్ధరాత్రి దాడి చేసి గాయపరిచిన ఘటన సోమవారం ఉదయం వెలుగులోకి వచ్చింది. తీవ్రగాయాలైన సంపత్‌ను స్థానికుల సహాయంతో మంచిర్యాల జిల్లా ప్రభుత్వ జనరల్ దవాఖానకు తరలించి చికిత్స అందించారు. పరిస్థితి విషమంగా ఉండడంతో మెరుగైన చికిత్స నిమిత్తం కుటుంబ సభ్యులు కరీంనగర్‌కు తరలించినట్లు సమాచారం. ఈ ఘటనపై మంచిర్యాల పట్టణ సీఐ ప్రమోద్ రావును వివరణ కోరగా దాడి జరిగింది వాస్తవమేనని, ఎవరూ ఫిర్యాదు చేయలేదన్నారు. సంపత్ పై గతంలో కేసులున్నాయని తెలిపారు.

పత్తి లోడ్ వ్యాన్ బోల్తా

కోటపల్లి, మార్చి 10 : కోటపల్లి మండలం ఎదుల్లబంధం గ్రామం సమీపంలో పత్తి లోడ్‌తో వెళ్తున్న డీసీఎం వాహనం అదుపు తప్పి బోల్తా పడింది. చెన్నూర్ జిన్నింగ్ మిల్లుకు రైతులు పత్తిని తీసుకువెళ్తుండగా డీసీఎం వ్యాన్ బోల్తా పడగా డ్రైవర్ సురక్షితంగా బయటపడ్డాడు. స్థానికులు పత్తిని మరో వాహనంలో వేసి జిన్నింగ్ మిల్లుకు తరలించారు.

మిస్సింగ్ కేసు నమోదు

మంచిర్యాల అర్బన్, మార్చి 10: మంచిర్యాల పట్టణంలోని కాలేజ్‌రోడ్డుకు నివాస ముంటున్న కోయల్కార్ వెంకటవరప్రసాద్ (46) అదృశ్యమైనట్లు మంచిర్యాల పట్టణ ఎస్ఐ వినీత సోమవారం తెలిపారు. ఆమె తెలిపిన వివరాల ప్రకారం ఈ నెల 7న ఉదయం ఇంటి నుంచి బయటకు వెళ్లిన వెంకటవరప్రసాద్ తిరిగి రాలేదని, కుటుంబ సభ్యులు చుట్టుప్రక్కల, బంధువుల ఇళ్లల్లో ఎంత వెతికినా ఆచూకీ లభించలేదన్నారు. భార్య ఉమా ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ వెల్లడించారు.

ప్రజాభిప్రాయ సేకరణ గ్రామాల్లోనే నిర్వహించాలి

బెల్లంపల్లి, మార్చి 10 : మందమర్రి ఏరియాలోని శాంతిఖని గని లాంగ్ వాల్ 2వ ప్రాజెక్టు కోసం, ప్రభావిత గ్రామాల్లోనే ప్రజాభిప్రాయ సేకరణ చేపట్టాలని ప్రభావిత గ్రామాల రైతులు కోరారు. ఈ మేరకు మంచిర్యాల కలెక్టర్ కుమార్‌దీపక్‌కు వినతి పత్రం సమర్పించారు. గని ఆవరణలో కార్యక్రమం ఏర్పాటు చేసి, పోలీసు బలగాలను మోహరించి, భయభ్రాంతులకు గురి చేశారని ఆరోపించారు. ప్రభావిత గ్రామాలైన, పెరిక పల్లె, బట్వాన్‌పల్లి, ఆకెనపల్లి, లింగాపూర్ తాళ్ల గురిజాల, గ్రామాల్లో మరోసారి ప్రజాభిప్రాయ సేకరణ చేపట్టి, స్థానిక ప్రజల, రైతుల, పరిస్థితులను స్వయంగా పరిశీలించి చూడాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో రైతులు గోమాస శ్రీనివాస్, ఎస్, కిరణ్ కుమార్, టీ మల్లేశ్ ,ఆకిరెడ్డి శంకర్, సింగతి నరేందర్, గోమాస వినోద్, కందుల రాకేశ్ కుమార్, అచ్చే శివ, తదితరులు పాల్గొన్నారు.

కోటపల్లి తహసీల్దార్‌గా రాఘవేంద్రరావు

కోటపల్లి, మార్చి 10 : కోటపల్లి తహసీల్దార్ రాఘవేంద్రరావ్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. కోటపల్లి తహసీల్దార్‌గా ఇన్నాళ్లు విధులు నిర్వహించిన మహేంద్ర నాథ్ కలెక్టరేట్‌కు బదిలీపై వెళ్లగా, కలెక్టర్‌లో విధులు నిర్వహిస్తున్న రాఘవేంద్రరావ్ కోటపల్లికి బదిలీపై వచ్చారు. నూతనంగా తహసీల్దార్‌గా బాధ్యతలు స్వీకరించిన రాఘవేంద్రనాథ్‌కు డీటీ నవీన్ ఆధ్వర్యంలో సిబ్బంది స్వాగతం పలికారు.

బాలుడిని బలిగొన్న కూల్ డ్రింక్ మూత

రుద్రాయన్ (ఫైల్)

లక్షెట్టిపేట, మార్చి 10 : కూల్‌డ్రింక్ బాటిల్ మూత ఓ బాలుడిని బలిగొంది. నోట్లు పెట్టుకొని ఆడుకుంటుండగా గొంతులో ఇరుక్కొని మృతి చెందాడు. ఈ ఘటన మంచిర్యాల జిల్లా లక్షెట్టిపేటలో ఆదివారం సాయంత్రం జరిగింది. ఎస్ఐ సతీశ్ కథనం ప్రకారం.. లక్షెట్టిపేట మున్సిపాలిటీ పరిధిలోని 9వ వార్డుకు చెందిన గడికొప్పుల సురేందర్.. తన భార్య, కూతురు, కుమారుడు రుద్రాయన్ (9నెలలు)తో కలిసి ఆదివారం సాయంత్రం కొమ్ముగూడంలోని తన బంధువుల ఇంట్లో జరిగిన ఫంక్షన్‌కు వెళ్లారు. ఈ క్రమంలో అక్కడ రుద్రయాన్ కూల్ డ్రింక్స్ బాటిల్ మూత నోట్లో పెట్టుకుని ఆడుకుంటుండగా గొంతులోకి వెళ్లింది. ఊపిరాడక ఉక్కిరి బిక్కిరవుతున్న కుమారుడిని చూసిన తల్లిదండ్రులు నోట్లో నుంచి మూత తీసి వెంటనే స్థానిక ప్రైవేట్ హాస్పిటల్‌కు తరలించారు. అక్కడి నుంచి మంచిర్యాలకు తీసుకెళ్లగా, అక్కడి వైద్యులు పరీక్షించి అప్పటికే బాబు మృతిచెందినట్లు తెలిపారు. కుమారుడి మృతితో తల్లిదండ్రులు శోకసముద్రంలో మునిగిపోయారు.

న్యాయం చేయాలని వినతి

వేమనపల్లి, మార్చి 10 : మండలంలోని బుయ్యారం గ్రామానికి చెందిన ఆదివాసీ రైతు మర్మల బుచ్చయ్య తనకు న్యాయం చేయాలని కోరుతూ ఆదివాసీ గిరిజన సంఘం నాయకులతో కలిసి సోమవారం తహసీల్దార్‌కు వినతి పత్రం అందించారు. బుచ్చయ్య మాట్లాడుతూ గ్రామ శివారులోని సర్వే నంబరు 94/17/2లో 5 ఎకరాల భూమిని 40 సంవత్సరాల క్రితం ప్రభుత్వం పట్టా అందించిందన్నారు. కానీ ఈ భూమిపై ఇదే గ్రామానికి చెందిన కోరకొప్పుల విజయ్‌గౌడ్, కోరకొప్పుల రమేశ్‌గౌడ్, కోరకొప్పుల సురేశ్‌గౌడ్ కన్ను పడి 15 సంవత్సరాల క్రితం పోలీసుల సహకారంతో బెదిరించి 5 ఎకరాల భూమిని కాజేశారని తెలిపారు. ఎన్నిసార్లు విన్నవించినా అధికారులు పట్టించుకోవడం లేదని న్యాయం చేయాలని కోరాడు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు బాగాల రాజన్న, ఎర్ర పున్నం, నాయకులు పాల్గొన్నారు.

అప్రెంటిస్‌షిప్ మేళాకు విశేష స్పందన

మంచిర్యాలటౌన్, మార్చి 10: మంచిర్యాలలోని ప్రభుత్వ ఐటీఐ కళాశాలలో సోమవారం నిర్వహించిన అప్రెంటిస్‌షిప్ మేళాకు విశేష స్పందన లభించింది. ఈ మేళాలో ఏడు కంపెనీలు 242 అప్రెంటిస్‌ల కోసం ఇంటర్వ్యూలు నిర్వహించగా 355 మంది అభ్యర్థులు హాజరయ్యారు. వీరిలో చెన్నైలోని ఎల్ అండ్‌టీ కన్‌స్ట్రక్షన్ స్కిల్ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్‌కు 33 మంది, సిర్పూర్ పేపర్ మిల్స్ కాగజ్‌నగర్‌కు 25 మంది, హైదరాబాద్‌లోని విఎల్ఆర్ ఫెసిలిటీస్‌కు 26 మంది, ప్రీమియర్ ఎనర్జీస్‌కు 29 మంది, ఆదర్శ ఆటోమోబైల్స్ మంచిర్యాలకు 27 మంది, శ్రీబాలాజీ సర్వీసెస్‌కు 2, ఎల క్ట్రానిక్స్ ప్రైవేట్ లిమిటెడ్‌కు 10 మంది అభ్యర్థులు అప్రెంటిస్‌షిప్ కోసం ప్రాథమికంగా ఎంపికైనట్లు ఐటీఐ ప్రిన్సిపాల్ వై రమేశ్‌బాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో మందమర్రి ఐటీఐ ప్రిన్సిపాల్ దేవానంద్, ట్రయినింగ్ ఆఫీసర్ దత్తాత్రి, డీటీవోలు వెంకటేశ్వర్లు, తదితరులున్నారు.

సన్నధాన్యానికి బోనస్ అందించాలి

దండేపల్లి, మార్చి10: ఖరీఫ్ సీజన్‌లో పండించిన సన్న రకం వరి ధాన్యానికి సంబంధించిన బోనస్‌ను అందించాలని కోరుతూ ఆలిండియా అంబేద్కర్ యువజన సంఘం జిల్లా కోకన్వీనర్ కొల్లూరి రవికుమార్ తహసీల్దార్ సంధ్యారాణికి ప్రజావాణిలో వినతిపత్రం అందించారు. సన్న రకం వరి ధాన్యానికి క్వింటాలుకు రూ.500 బోనస్ ఇస్తామని ప్రకటించిందని, ఐకేపీ కేంద్రంలో ధాన్యం విక్రయించి నెలలు గడుస్తున్నా ఇప్పటి వరకు బోనస్ డబ్బులు రాలేదన్నారు. వెంటనే డబ్బులు ఇప్పించాలని కోరారు.

సింగరేణి సామగ్రి చోరీ కేసులో నలుగురి రిమాండ్

తాండూర్, మార్చి 10 : బెల్లంపల్లి ఏరియా తాండూర్ మండలంలోని ఏరియా స్టోర్స్ లో చోరీకి పాల్పడిన నలుగురు నిందితులను అరెస్టు చేసి కోర్టులో హాజరు పరిచినట్లు తాండూర్ సీఐ కుమారస్వామి తెలిపారు. సోమవారం తాండూర్ సర్కిల్ కార్యాలయం వద్ద నిందితుల వివరాలను ఆయన వెల్లడించారు. గ్రామాల్లో తిరుగుతూ సబ్బులు సర్ఫ్ లు అమ్ముకునే మందమర్రికి చెందిన మోతే రాజయ్య, మోతే నరసయ్య, మోతే తిరుపతి, మధు అనే నలుగురు వ్యక్తులు ఈ సంవత్సరం జనవరి 8వ తేదీన గోలేటి ఏరియా వర్క్‌షాప్‌లో సింగరేణి అధికారులు నిల్వ ఉంచిన ఇత్తడి పరికరాలు ఏడింటిని చాకచక్యంగా దొంగిలించారు. సింగరేణి అధికారులు తెలిపిన ప్రకారం వీటి విలువ రూ. 6.22 లక్షలు ఉంటుందన్నారు. ఈ మేరకు సింగరేణి అధికారులు ఇచ్చిన ఫిర్యాదు, వారు అందించిన ఆధారాలతో దర్యాప్తు చేపట్టారు. సోమవారం ముందస్తుగా అందిన సమాచారం మేరకు మండలంలోని నయారా పెట్రోల్ బంక్ వద్ద గస్తీ నిర్వహించగా మందమర్రి నుంచి తాండూర్ వైపు రెండు మోటర్ బైక్ లపై వచ్చిన నలుగురిని అరెస్టు చేశారు. వీరి వద్దనుంచి ఇత్తడి పరికరాలను కరిగించి ముద్దగా చేసిన రెండు ఇత్తడి ముడి సరుకులను, మోటార్ బైక్ లను స్వాధీనం చేసుకొని వారిని అరెస్టు చేసి కోర్టులో హాజరు పరిచినట్లు తెలిపారు.పోలీస్ సిబ్బందిని సీఐ అభినందించారు. ఈ కార్యక్రమంలో మాదారం ఎస్ఐ సౌజన్య, సిబ్బంది ఉన్నారు.

సీపీ శ్రీనివాస్‌కు వీడ్కోలు పలికిన అధికారులు

సీపీ శ్రీనివాస్‌కు వీడ్కోలు పలుకుతున్న అధికారులు

మంచిర్యాల అర్బన్, మార్చి 10 : రామగుండం పోలీస్ కమిషనరేట్‌లో పరిధిలో చేసిన సేవలు ఎంతో సంతృప్తినిచ్చాయని సీపీ శ్రీనివాస్ అన్నారు. సోమవారం రామగుండం పోలీస్ కమిషనరేట్ హెడ్ క్వార్టర్స్‌లో నిర్వహించిన వీడ్కోలు సమావేశంలో ఆయనను ఘనంగా సత్కరించారు. ప్రత్యేకంగా అలంకరించిన వాహనంలో ఆయనను కూర్చోబెట్టి హెడ్ క్వార్టర్స్ గేట్ వరకు తాడుతో లాగి సాదరంగా వీడ్కోలు పలికారు. సీపీ శ్రీనివాస్ మాట్లాడుతూ 13 నెలల పాటు ఇక్కడ పనిచేశానని, తనకు సహకరించిన పోలీసు అధికారులు, సిబ్బందికి ధన్యవాదాలు తెలిపారు. అందరి సమన్వయంతో పార్లమెంట్ ఎన్నికలు, వీవీఐపీ కార్యక్రమాలు, పోటీ పరీక్షలు ప్రశాంతంగా నిర్వహించామన్నారు.

ఉత్పత్తి, రక్షణలో ఆర్కే-న్యూటెక్ ఆదర్శం

శ్రీరాంపూర్, మార్చి 10 : శ్రీరాంపూర్ ఏరియా ఆర్కే న్యూటెక్ ఉద్యోగులు రక్షణతో కూడిన ఉత్పత్తి సాధిస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారని శ్రీరాంపూర్ జీఎం ఎం శ్రీనివాస్ పేర్కొన్నారు. ఈ నెల 8వ తేదీ రాత్రి బదిలీ నాటికి ఆర్కే-న్యూటెక్ గని 2024-25 వార్షిక నిర్దేశిత లక్ష్యం 1,60,000 టన్నులు సాధించిన సందర్భంగా సోమవారం గనిని ఏర్పాటు చేసిన కార్మికుల అభినందన సభ నిర్వహించారు. ఉత్తమ ఉద్యోగులకు ఆయన బహుమతులు అందజేశారు. ఆర్కే న్యూటెక్ గనికి విచ్చేసిన జీఎం ఎం. శ్రీనివాస్‌ను, ఏజీఎంగా పదోన్నతి పొందిన గ్రూపు ఏజెంట్ కుర్మ రాజేందర్‌ను డీవైజీఎం ఈ స్వామిరాజు, కార్మిక సంఘాల నాయకులు సన్మానించారు.

సమాజ అభివృద్ధిలో మహిళల పాత్ర కీలకం

మందమర్రి, మార్చి 10: సమాజ అభివృద్ధిలో మహిళలు కీలక పాత్ర పోషిస్తున్నారని వారి సేవలు అనిర్వచనీయమని ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా సభ్యుడు ఉదారి చంద్రమోహన్ గౌడ్, కురుమ సంఘం జిల్లా అధ్యక్షుడు గుంట శ్రీశైలం, శ్రీచైతన్య పాఠశాల ప్రిన్సిపల్ రమేశ్ అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని పాఠశాల ఆవరణలో సోమవారం నిర్వహించిన కార్యక్రమంలో టాలెంట్ కల్చరల్ ఆర్ట్స్, సమష్టి చేయూత వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో వివిధ రంగాల్లో రాణిస్తున్న మహిళా ఉద్యోగులకు, మహిళలను సన్మానించి, నారీశక్తి పురస్కారాలను అందజేశారు. టాలెంట్ కల్చరల్ ఆర్ట్స్ సంస్థ నిర్వాహకుడు సునార్కర్ రాంబాబు అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో మందమర్రి అర్బన్ పీహెచ్‌సీ డాక్టర్ మానస, డాక్టర్ భవాని, మహిళా కానిస్టేబుల్ పీ.సౌజన్య, ఎం.అశ్విత, బ్యూటీషియన్ ట్రైనర్ గడ్డం మానస, కూచిపూడి నృత్య గురువు గట్టు శ్రావణి, బత్తుల సరితలకు శాలువాలతో సన్మానించి నారీశక్తి పురస్కారాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో రాగిడి రాంరెడ్డి, మాస్టర్ సాయి తదితరులు పాల్గొన్నారు.

ఆదర్శనీయురాలు సావిత్రీబాయి ఫూలే

- వర్ధంతి కార్యక్రమాల్లో వక్తలు
- చిత్రపటాలు, విగ్రహాల వద్ద నివాళులు

చెన్నూర్‌లో సావిత్రీ బాయి ఫూలే విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పిస్తున్న నాయకులు

చెన్నూర్, మార్చి 10: చెన్నూర్‌లో మహాత్మా జ్యోతిరావు ఫూలే యువజన సంఘం ఆధ్వర్యంలో సావిత్రి బాయి ఫూలే వర్ధంతిని సోమవారం ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని సావిత్రి బాయి ఫూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సావిత్రి బాయి ఫూలే చేసిన సేవలను వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సాధనబోయిన కృష్ణ, మాజీ మున్సిపాలిటీ వైస్ చైర్మన్ నవాజొద్దీన్, మాజీ కౌన్సిలర్ జోడు శంకర్, బీఆర్ఎస్ నాయకులు రాంలాల్ గిల్డా, జడల మల్లేశ్, పెండ్యాల లక్ష్మణ్, కొప్పుల రవీందర్, నెన్నల భీమయ్య, నయాబ్, జడల వెంకన్న, తాటికొండ సురేశ్ పాల్గొన్నారు.

కాసిపేట, మార్చి 10 : కాసిపేటలోని దేవాపూర్ నాయకపుగూడ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఆవరణలో సావిత్రి బాయి ఫూలే వర్ధంతిని ఆదివాసీ నాయక్ పోడ్ సేవా సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆదివాసీ నాయక్ పోడు సేవా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొమ్ముల బాపూ మాట్లాడుతూ సావిత్రీ బాయి ఫూలే భర్త జ్యోతిరావు ఫూలే సహకారంతో విద్యనభ్యసించి పూణేలో బడుగు బలహీన వర్గాల మహిళలకు విద్య కోసం మొట్ట మొదటిసారి పాఠశాలలు ఏర్పాటు చేసిన మహనీయురాలు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్ద మనిషి రోడ్డ రాజ యశ్వంత్ మహరాజ్, భూ నిర్వాసితుల సంఘం నాయకులు బోగె పోశం, ఎస్ఎఫ్ఐ నాయకులు కొమ్ముల రజిత, మహిళా సంఘాల నాయకులు మేసినేని అర్చన, రోడ్డ లక్ష్మి మహిళా, ప్రధానోపాధ్యాయురాలు నవీన, కొమ్ముల సంజీవ్, సంద్ర మహేశ్,పోషక్క, విద్యార్థులున్నారు.

లక్షెట్టిపేట, మార్చి 10 : పట్టణంలోని మోదెలలో సావిత్రి బాయి ఫూలే వర్ధంతిని అంబేద్కర్ యువజన సంఘం, మోదెల కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం సీనియర్ నాయకులు చాతరాజు రాజన్న, పట్టణ అధ్యక్షుడు తొగరు రాజు, మోదెల అధ్యక్షుడు సామనపల్లి దుర్గాంజనేయులు, మండల ఉపాధ్యక్షుడు భైరం లింగన్న, ప్రధాన కార్యదర్శి అల్లంపల్లి రమేశ్, ఉపాధ్యక్షులు లింగంపల్లి సుధాకర్, కండె మొగిలి, మంచాల కుమార్, మోదెల ప్రధాన కార్యదర్శి మామిడి ప్రదీప్, తోట రమేశ్, చాత రాజు శివ కుమార్, చాతరాజు రాజేశ్, లింగంపల్లి శ్రీకర్, చాతరాజు సంతోష్, చిన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

మందమర్రి, మార్చి 10 : మందమర్రి మార్కెట్‌లో జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సావిత్రీబాయి ఫూలే చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం నాయకులు నేరెళ్ల వెంకటేశ్, బొలిశెట్టి రాజయ్య, బేర వేణుగోపాల్, గట్ల సారంగపాణి, తాజుద్దీన్, దేవరపల్లి ప్రభాకర్, సకినాల శంకర్, రాజు, మాన కొండ శంకర్, ప్రసాద్, మూర్తి పాల్గొన్నారు.

ఆసిఫాబాద్ అంబేద్కర్ చౌక్, మార్చి 10: సోమవారం జిల్లా కేంద్రంలోని ప్రజా సంఘాల కార్యాలయంలో సీపీఎం ఆధ్వర్యంలో సావిత్రి బాయి ఫూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు బండారు రవి కుమార్, జిల్లా కార్యదర్శి కుషన్న రాజన్న, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కోట శ్రీనివాస్, దుర్గం దినకర్, జిల్లా కమిటీ సభ్యులు ఆనంద్ కుమార్, కార్తి, సాయి కృష్ణ, రాజేందర్ తదితరులు ఉన్నారు.

కెరమెరి, మార్చి 10: మండల కేంద్రంలోని మాలీ సంక్షేమ సంఘం కార్యాలయంలో సావిత్రిబాయి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాలీ సంక్షేమ సంఘం మండలాధ్యక్షుడు కావుడే తులసీరాం, పెందోర్ శ్యాంరావు పటేల్ సేవా సమితి వ్యవస్థాపకుడు పెందోర్ శ్రీనివాస్, నాయకులు సెడ్మకి తుకారాం, సెండే నారాయణ, కొట్రాంగే తిరుపతి, వాడై సోనేరావు పటేల్, వాడై సుధాకర్, వాడై దేవేందర్, సెండే సక్కారాం, వాడై సుభాష్, వాడై శ్రీకాంత్, నికోడే నారాయణ, సోమయ్య, ప్రకాశ్ తదితరులు ఉన్నారు.

కాగజ్‌నగర్, మార్చి 10: కాగజ్‌నగర్‌లోని విశ్రాంతి ఉద్యోగుల సంఘం భవనంలో సావిత్రిబాయి ఫూలే వర్ధంతిలో భాగంగా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కోసిని గ్రామంలో సావిత్రి బాయి ఫూలే వర్ధంతి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సిటిజన్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి మూర్త సత్యనారాయణ, ప్రతినిధులు కలికోట రమణయ్య, ఆకుల నాగేశ్వర్ రావు, కోటేశ్వర రావు, చిలుక లక్ష్మీనారాయణ, మూర్త ఉపేందర్, వ్యాపార వేత్త సుదర్శన్ తదితరులున్నారు.

ఓపెన్ జిమ్ పరికరాల పరిశీలన

- 'నమస్తే' కథనానికి స్పందన

ఓపెన్ జిమ్ పరికరాలను పరిశీలిస్తున్న అధికారులు

మందమర్రి, మార్చి 10: మందమర్రి పట్టణంలోని సింగరేణి పాఠశాల మైదానంలో ఏర్పాటు చేసిన ఓపెన్ జిమ్ పరికరాలను మున్సిపల్ అధికారులు పరిశీలించారు. ఈ నెల 3న నమస్తే తెలంగాణ దిన పత్రికలో ఓపెన్ జిమ్‌ను పట్టించుకోరా అనే శీర్షికన ప్రచురితమైన కథనానికి మున్సిపల్ అధికారులు స్పందించారు. మున్సిపల్ కమిషనర్ తుంగపిండి రాజలింగు డీఈ సుమతితో కలసి పాఠశాల ఆవరణలో గల ఓపెన్ జిమ్‌ను పరికరాలను పరిశీలించారు. జిమ్‌లో చెడిపోయిన పరికరాలకు మరమ్మత్తులు చేపించాలని డీఈ సుమతిని ఆదేశించారు.

ప్రజావాణిలో అర్జీల వెల్లువ

కోటపల్లి, మార్చి 10 : భూ సమస్యల పరిష్కారం పై కోటపల్లి తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ రాఘవేంద్రరావ్, ఎస్ఐ రాజేందర్ ఆధ్వర్యంలో ఫిర్యాదులు స్వీకరించారు.

తాండూర్, మార్చి 10 : తాండూర్ తహసీల్ కార్యాలయంలో సోమవారం రెవెన్యూ, పోలీసుల సంయుక్తంగా నిర్వహించిన భూ భూత గాదాల పరిష్కార వేదికలో ఒక్క దరఖాస్తు వచ్చినట్లు ఎంపీడీవో పీ శ్రీనివాస్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మాదారం ఎస్ఐ సౌజన్య, ఆర్ఐ లు ఎజాజొద్దీన్, అంజన్ కుమార్ పాల్గొన్నారు.

కాసిపేట, మార్చి 10 : భూ తగాదాల పరిష్కారంపై పోలీసు, రెవెన్యూ శాఖలు సంయుక్తంగా నిర్వహించిన కార్యక్రమంలో నాలుగు దరఖాస్తులను స్వీకరించినట్లు తహసీల్దార్ భోజన్న వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సత్యనారాయణ సింగ్, కాసిపేట ఎస్ఐ ప్రవీణ్ కుమార్, దేవాపూర్ ఎస్ఐ ఆంజనేయులు, సీనియర్ అసిస్టెంట్ ఆకుల లక్ష్మీనారాయణ, ఏవో చల్ల ప్రభాకర్,అధికారులు పాల్గొన్నారు.

జైపూర్, మార్చి 10: మండలంలోని వివిధ గ్రామాల్లో భూతగాదాలు, భూసమస్యలపై అర్జీలు స్వీకరణ కార్యక్రమం నిర్వహించినట్లు తహసీల్దార్ వనజారెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ శ్రీధర్, ఎంపీఓ బాపురావు తదితరులు పాల్గొన్నారు.

మందమర్రి రూరల్, మార్చి10: మండలంలోని తహసీల్ కార్యాలయంలో భూసమస్యల అర్జీల స్వీకరణ కార్యక్రమం నిర్వహించినట్లు తహసీల్దార్ సతీశ్‌కుమార్ తెలిపారు. విలేజ్ మందమర్రి కి సంబంధించిన సమస్యపై బాధితులు వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో మందమరి ఎస్ఐ ఎస్.రాజశేఖర్, రామకృష్ణాపూర్ ఎస్ఐ రాజశేఖర్, ఆర్ఐ గణపతి పాల్గొన్నారు.

వేమనపల్లి, మార్చి 10 : వేమనపల్లి తహసీల్ కార్యాలయంలో ప్రజావాణిలో రెండు దరఖాస్తులు వచ్చినట్లు తహసీల్దార్ రమేశ్ తెలిపారు. కార్యక్రమంలో స్థానిక ఎస్ఐ శ్యామ్ పటేల్, అధికారులు పాల్గొన్నారు.

లక్షెట్టిపేట, మార్చి 10: తహసీల్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో వివిధ గ్రామాల నుంచి అర్జీలను తహసీల్దార్ దిలీప్ కుమార్ స్వీకరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మారుతి ప్రసాద్, ఎంపీడీవో సరోజ, ఎస్ఐ సతీశ్, ఏవో శ్రీకాంత్, ఎంపీవో శ్రీనివాస్ తదితరులున్నారు.

బెల్లంపల్లి, మార్చి 10 :బెల్లంపల్లి తహసీల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన భూతగాదాల సమస్యల పరిష్కార కార్యక్రమంలో తహసీల్దార్ జ్యోష్ణ, వన్ టౌన్ సీఐ దేవయ్య, మున్సిపల్ కమిషనర్ కమిషనర్ శ్రీనివాసరావు, తాళ్ల గురజాల ఎస్ఐ రమేశ్ పాల్గొన్నారు. మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణికి ఒక్క అర్జీ రాలేదని ఎంపీడీవో మహేందర్ తెలిపారు. .

ఐకే 1ఏ గనిలో అనుమానాస్పదంగా కార్మికుడి మృతి

- బాధిత కుటుంబానికి న్యాయం చేయాలి
- కార్మిక సంఘాల డిమాండ్

రాంచందర్(ఫైల్)

భౌతిక కాయాన్ని సందర్శిస్తున్న టీబీజీకేఎస్ నాయకులు

జైపూర్, మార్చి 10: శ్రీరాంపూర్ డివిజన్‌లోని ఇందారంఖని 1ఏ గని మొదటిషిఫ్టులో సోమవారం జనరల్ మజ్దూర్ కార్మికుడు పచ్చునూరి రాంచందర్ (32) అనుమానాస్పదంగా మృతిచెందాడు. తోటి కార్మికులు తెలిపిన వివరాల ప్రకారం.. జనరల్ మజ్దూర్ కార్మికుడైన రాంచందర్ మొదటిషిఫ్టు యాక్టింగ్ మ్యాన్ రైడింగ్ ఆపరేటర్‌గా విధులు నిర్వహిస్తున్నాడు. మొదటి షిఫ్టు విధుల్లో అండర్ గ్రౌండ్ మూడో డిప్ జీరో లేవల్ వద్ద రెండో మ్యాన్‌రైడింగ్ (భూగర్భంలో కార్మికులను పని స్థలాల వద్ద దింపు యంత్రం) ఆపరేటర్‌గా పని చేస్తున్నాడు. ఒక్కసారిగా మ్యాన్‌రైడింగ్ స్టేషన్లో రాంచందర్ కుప్పకూలగా తోటి కార్మికులు అధికారులకు సమాచారం అందించి పైకి తీసుకువచ్చి ఆర్కే 8 డిస్పెన్సరికి ఆ తర్వాత రామకృష్ణాపూర్ ఏరియా దవాఖానకు తరలించగా అప్పటికే మృతి చెందినట్లు తెలిపారు. కాగా మృతుడి తండ్రి పచ్చునూరి రాయమల్లు ఫిర్యాదులో తమ కుమారుడు అస్వస్థకు గురయ్యారని అధికారులు సమాచారం ఇవ్వగా వచ్చామని వచ్చి చూస్తే అండర్ గ్రౌండ్ పని స్థలాల వద్ద గాయపడ్డాడని కళ్ల కింద గాయాలున్నాయని ఫిర్యాదులో పేర్కొన్నారు. మృతిపై సమగ్ర వి